విలేకర్లు కావలెను
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో
అది తక్కువ సమయంలో ప్రజాధరణ పొందుతున్న
మన ప్రజాశక్తి తెలుగు దినపత్రికలో
అనుభవం, ఆసక్తిగల విలేకర్లు కావలెను
ఎటువంటి టార్గెట్లు లేవు
జిల్లా స్టాఫ్ రిపోర్టర్
నియోజకవర్గ ఆర్.సి
మండల రిపోర్టర్
సంప్రదించండి : 9030320743



తెలుగు దినపత్రిక

# మన ప్రజాశక్తి

ప్రజాగళమే.. మా కలం

www. ManaPrajasakti.com

తెలంగాణ\ ఆంధ్రప్రదేశ్






నల్గొండ | బుధవారం | 3-6-2026 | ఎడిటర్: మెరుగు. భరత్ కుమార్ | సంపుటి: 1 | సంచిక:215 | పేజీలు: 8 | వెల: రూ.4/-


# తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పేలా ఎదగాలి

- పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు
- ప్రభుత్వ పురోగతిని వివరించిన సీఎం రేవంత్ రెడ్డి
- అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరిస్తున్నారని హర్షం

## రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చడమే లక్ష్యం: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్2**

ప్రపంచానికే తెలంగాణను గేట్‌వేగా నిలబెట్టాలన్నది తన కల అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దానికి తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంటే మార్గమని తెలిపారు. 2034 నాటికి 1 ట్రిలియన్ డాలర్లు, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా నిలబెట్టాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. దీనికి ప్రజల అండదండలు, సహకారం కావాలని కోరారు. ప్రజల ఆశీర్వాదంతో ఈ లక్ష్యాన్ని చేరుకుంటామని విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాల్లో సీఎం ఈ వ్యాఖ్యలు చేశారు. అంతకుముందు ఆయన, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సీఎం జాతీయ జెండాను ఎగురవేసి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.రెండున్నరేళ్లలో అన్ని ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌పై అభిమానం చూపారని సీఎం రేవంత్ తెలిపారు. ఈ ఆదరణ తమ ప్రభుత్వంపై మరింత బాధ్యతను మోపిందన్నారు. ఏ రాష్ట్రంలోనూ లేని తరహాలో తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రాచరిక ఆలోచనలను ఓడించి ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని వ్యాఖ్యానించారు. 30 నెలల్లో ప్రజల ఆశలు, ఆశయాలను నెరవేర్చడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. 2047 విధాన పత్రంలో రైతులకు ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. రాష్ట్రంలో 2.36 కోట్ల టన్నుల పంట దిగుబడులు రావడం గర్వకారణమన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా రైతుల నుంచి చివరి గింజ వరకూ కొంటామని పునరుద్ఘాటించారు. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న సాగు గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. తెలంగాణ హక్కుల సాధన కోసం అన్ని వేదికల్లో పోరాడుతున్నామని రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టుకు తిరిగి ప్రాణం పోస్తున్నామని పేర్కొన్నారు. తుమ్మిడిహట్టి నిర్మాణం కోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నట్లు చెప్పారు. మరోవైపు తెలంగాణ మహిళలు దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు రూ.లక్ష కోట్ల రుణాలిస్తామని తెలిపారు. ఇప్పటికే రూ.60 వేల కోట్ల సున్నా వడ్డీ రుణాలు అందజేశామన్నారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలు రూ.10 వేల కోట్ల విలువైన ప్రయాణాలు సాగించారన్నారు. తెలంగాణ సాధన కోసం నిరుద్యోగ యువత పోరాటం చేసిందని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. ఉద్యోగ నియామక ప్రక్రియను పకడ్బందీగా చేపడుతున్నట్లు తెలిపారు.

---

పాలకుల తప్పులకు ప్రజలను

# బాధ్యులను చేయొద్దు

- ఓ విశ్లేషకుడు అమిత్ షాతో తన భేటీపై తప్పుగా మాట్లాడటంతో వివాదం మొదలైందన్న పవన్
- తనకు తెలంగాణ ప్రజలంటే గౌరవం అని వెల్లడి
- పాలకులను మాత్రమే తాను వ్యతిరేకిస్తున్నాని స్పష్టీకరణ



**హైదరాబాద్,జూన్2**

ఆంధ్రా, తెలంగాణ ప్రజల మధ్య కొందరు కావాలనే విద్వేషాలు రెచ్చగొడుతున్నారని, ఇది దేశ సమగ్రతకే ప్రమాదమని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. పాలకుల తప్పులకు ప్రజలను బాధ్యుల్ని చేయడం సరికాదని, తాను ఎప్పుడూ తెలంగాణ ప్రజలను గౌరవిస్తానని స్పష్టం చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రొఫెసర్ నాగేశ్వర్ వ్యాఖ్యల విషయంలో ఇటీవల తనపై జరుగుతున్న దుష్ప్రచారం పట్ల తీవ్రంగా స్పందించారు.”అసలు ఈ గొడవ ఎందుకు, ఎక్కడ మొదలైందంటే... నేను గౌరవించే ఓ రాజకీయ విశ్లేషకుడు, కేంద్ర హోంమంత్రి అమిత్ షా గారితో నా భేటీ గురించి మీడియాలో తప్పుడు వ్యాఖ్యలు చేశారు.

---

## తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటే

- రెండు తెలుగు రాష్ట్రాలు అభివృద్ధిలో పోటీ పడాలన్న చంద్రబాబు
- హైదరాబాద్, అమరావతి ప్రపంచంలోనే అత్యుత్తమ నగరాలుగా ఎదగాలని ఆకాంక్ష



**అమరావతి,జూన్2,**

తెలంగాణ రాష్ట్ర 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ... రెండు రాష్ట్రాలు భౌగోళికంగా విడిపోయినప్పటికీ, తెలుగు జాతి ఎప్పుడూ ఒక్కటేనని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

---

## 380 పాయింట్లు పెరిగిన సెన్సెక్స్

**ఐటీ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు**

**ఇంటర్నెట్ డెస్క్,జూన్2**

భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాలతో ముగిశాయి. ఐటీ, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు సానుకూలంగా స్పందించాయి. అయితే, భారత్-అమెరికా మధ్య కీలక వాణిజ్య చర్చలు జరుగుతున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు.



---

భారత్-నేపాల్ సరిహద్దు వివాదంలో మూడో దేశం

# జోక్యం కుదరదు

- ఇది పూర్తిగా ద్వైపాక్షిక అంశమని భారత విదేశాంగ శాఖ వెల్లడి
- - భారత్, నేపాల్ పరస్పరం భూభాగాలు ఆక్రమించుకున్నాయన్న నేపాల్ ప్రధాని వ్యాఖ్యలు
- ద్వైపాక్షిక చర్చలకే కట్టుబడి ఉన్నామని భారత్ స్పష్టీకరణ



**ఇంటర్నెట్ డెస్క్,జూన్2**

భారత్, నేపాల్ మధ్య ఉన్న సరిహద్దు వివాదం పూర్తిగా ద్వైపాక్షిక అంశమని, ఇందులో మూడో దేశం ప్రమేయానికి ఆస్కారమే లేదని భారత్ మరోసారి స్పష్టం చేసింది. ఇరు దేశాల మధ్య ఉన్న సమస్యలను చర్చల ద్వారా, చారిత్రక ఆధారాల ప్రాతిపదికన పరిష్కరించుకోవాలని పేర్కొంది.నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఇటీవల పార్లమెంటులో చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో భారత్ స్పందించింది. సరిహద్దు సమస్య పరిష్కారానికి భారత్, చైనాలతో మాట్లాడడమే కాకుండా, యూకే ప్రభుత్వంతో కూడా మాట్లాడామని చెప్పారు. యూకే ప్రభుత్వం కూడా దీనిపై దృష్టిసారించాలని కోరుకుంటున్నామని, ఎందుకంటే, భారత్ ను బ్రిటీషర్లు పరిపాలించిన చరిత్రతో ఈ సమస్యకు సంబంధం ఉందని వివరించారు.అంతేకాకుండా, భారత్ తమ భూభాగంలోకి చొరబడినట్లే, నేపాల్ కూడా కొన్ని ప్రాంతాల్లో భారత భూభాగాలను ఆక్రమించుకుందని ఆయన వ్యాఖ్యానించారు.ఈ వ్యాఖ్యలు నేపాల్ పార్లమెంటులో తీవ్ర దుమారం రేపాయి. ప్రభుత్వ వైఖరిని బలహీనపరిచారంటూ ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. దీంతో నేపాల్ విదేశాంగ శాఖ వెంటనే రంగంలోకి దిగి వివరణ ఇచ్చింది. ప్రధాని వ్యాఖ్యలు సరిహద్దులోని 'దస్‌గజ' (నో-మ్యాన్స్ ల్యాండ్) ప్రాంతంలో ఇరు దేశాల పౌరుల భూ వినియోగానికి సంబంధించినవని, అధికారిక ప్రాదేశిక వాదనలకు కాదని పేర్కొంది

---

ఇళ్లలో, ఆలయాల్లో ఉన్న బంగారాన్ని

# రీసైకిల్ చేయాలి

**బంగారం దిగుమతులు తగ్గించి విదేశీ మారక నిల్వలను కాపాడటమే లక్ష్యం**

**న్యూఢిల్లీ,జూన్2**

ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో నెలకొన్న అనిశ్చితుల నేపథ్యంలో దేశ విదేశీ మారక నిల్వలపై ఒత్తిడిని తగ్గించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రజలకు ఒక కీలక పిలుపునిచ్చారు. కొత్తగా బంగారం దిగుమతి చేసుకునే బదులుగా ఇళ్లలో, దేవాలయాల్లో నిరుపయోగంగా ఉన్న బంగారాన్ని రీసైక్లింగ్ చేయడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ విధానం ద్వారా బంగారం దిగుమతులపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గించవచ్చని ప్రధాని అభిప్రాయపడ్డారు.భారత్



ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారం వినియోగదారుగా ఉన్నప్పటికీ, దేశీయంగా ఉత్పత్తి చాలా స్వల్పం.

---

సీబీఎస్ఈ

# పోర్టల్‌పై సైబర్ దాడి

- ఫైళ్ల దొంగతనం కోసం లక్ష సార్లు యత్నించినట్లు సీబీఎస్ఈ బోర్డు వెల్లడి.
- దాడులు జరిగినా పోర్టల్ నార్మల్‌గా పనిచేసిందని ప్రకటన
- మధ్యాహ్నానికి 18 వేల దరఖాస్తులు పూర్తయ్యాయని వెల్లడి

**ఇంటర్నెట్ డెస్క్,జూన్2**

సీబీఎస్ఈ వెబ్‌పోర్టల్‌పై హ్యాకర్లు భారీ సైబర్ దాడికి తెగబడ్డారు. విద్యార్థుల రీ-ఎవాల్యుయేషన్, వెరిఫికేషన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైన మొదటి రోజే ఈ ఘటన జరిగింది. అయితే ఈ దాడులను తిప్పికొడుతూ పోర్టల్ ఆగకుండా పనిచేస్తోందని అధికారులు వెల్లడించారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి వెబ్‌సైట్ యథావిధిగా సేవలందిస్తోందని సీబీఎస్ఈ స్పష్టం చేసింది.

**రెండు నిమిషాల్లో ముప్పేట దాడి**

ఈ సైబర్ దాడికి సంబంధించిన వివరాలను సీబీఎస్ఈ 'ఎక్స్' వేదికగా పంచుకుంది. హ్యాకర్లు ఒకేసారి పెద్ద ఎత్తున 'డినైల్ ఆఫ్ సర్వీస్' దాడికి ఒడిగట్టారు.


---

## తెలంగాణ ఏమైనా మీ అయ్య జాగీరా? రావొద్దనడానికి మీరెవరు

- తెలంగాణలో ఇకపై జనసేన పోటీ చేస్తుందని పవన్ ప్రకటన
- బెదిరింపులకు, హెచ్చరికలకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టీకరణ
- చెరువు కబ్జా ఆరోపణలపై సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ సవాల్

**హైదరాబాద్,జూన్2**

తెలంగాణ గడ్డతో తనకు రాజకీయాలకు అతీతమైన అనుబంధం ఉందని, ఈ ప్రాంతంపై ఎనలేని ప్రేమ ఉందని జనసేన అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. తనపై కొందరు చేస్తున్న విమర్శలు, బెదిరింపుల నేపథ్యంలో ఆయన మంగళవారం హైదరాబాద్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో ఘాటుగా స్పందించారు. ఇకపై తెలంగాణలో జరిగే ఎన్నికల్లో జనసేన పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని సంచలన ప్రకటన చేశారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి తెరలేపారు.ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, “హైదరాబాద్‌లో ఎలా అడుగు పెడతావని, ఇక్కడ నీకేం పని అని కొందరు నన్ను



ప్రశ్నిస్తున్నారు. దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

GENERAL జనరల్

మన ప్రజాశక్తి తెలుగు దినపత్రిక
www.ManaPrajasakti.com

# పాములపహాడ్ లో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి,మిర్యాలగూడ జూన్ 2:**



రాష్ట్ర సాధన కోసం తెలంగాణ అమరవీరుల త్యాగం వెలకట్టలేమని తోట సత్తిరెడ్డి అన్నారు.నల్గొండ జిల్లా మాడుగులపల్లి మండలం పాములపహాడ్ లో గ్రామ శాఖ అధ్యక్షులు తోట సత్తిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతోమంది ప్రాణ త్యాగాల ఫలితంగానే తెలంగాణ సహకారం అయిందని,కేసీఆర్ నాయకత్వంలో 10 సంవత్సరాలు సబండ వర్గాలకు న్యాయం జరిగిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రైతు భరోసా,యూరియా అందక,ధాన్యం సకాలంలో కొనుగోలు చేయక, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.తెలంగాణ ప్రజానీకం ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాబోయే ఎలక్షన్ లో ప్రజలు సరైన సమాధానం చెప్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ యాతం లక్ష్మి,గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు చింతకాయల సైదులు యాదవ్,బి.ఆర్.ఎస్ పార్టీ వార్డ్ మెంబర్లు,సీనియర్ నాయకులు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

### ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయం లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేస్తోందని ఉప్పల్ ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ తెలిపారు పేదలు, రైతులు, మహిళలు, యువత, విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధితో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉప్పల్ ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన వేడుకల్లో ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు . అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో పూల్ సింగ్ చౌహాన్ అందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈకార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ తహశీల్దార్ బి.శ్రీపాల్ ఉప్పల్ ఆర్ఐలు ఎం.అశ్విని గౌడ్,ఎ.వీరేంద్ర, సాయి,సీనియర్ అసిస్టెంట్ నైదా,సర్వేర్ వెంకన్న,జూనియర్ అసిస్టెంట్ లు పి.వెంకన్న, ఎం,అలివేలు, కంప్యూటర్ ఆపరేటర్ సునీత,ప్రవీణ్,అటెండర్స్ సత్యనారాయణ,సంజీవ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ముగిసిన ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి జెవియల్ మెమోరియల్ క్రికెట్ కప్









**మఠంపల్లి రూరల్ జూన్2(మన ప్రజా శక్తి)**

సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో జెవియల్ మెమోరియల్ క్రికెట్ కప్ మంగళవారం నాడు క్రీడలు ముగిశాయి. మొదటి బహుమతి దాత మాజీ క్రికెట్ ప్లేయర్ జవ్వాజి వెంకటేశ్వర్లు జ్ఞాపకార్థం కుమారుడు జవ్వాజి నవీన్ ముదిరాజ్ ప్రథమ బహుమతి 20016మరియు కప్ గెలుపొందిన జమ్మిచెట్టు క్రికెట్ కెప్టెన్ లక్ష్మణ్ రాజు మరియు తోటి క్రీడాకారులకు జవ్వాజి నవీన్ ముదిరాజ్ చేతుల మీదగా బహుమతులు ప్రధానోత్సవం జరిగింది.ద్వితీయ బహుమతి 10016మరియు షీల్డ్ దాత కోలాహలం రాకేష్ రాజు ఏఇ చేతుల మీదుగా గెలుపొందిన మేనేజ్మెంట్ కమిటీ క్రికెట్ కెప్టెన్ పులి రామకృష్ణ గౌడ్ మరియు క్రీడాకారులు అందజేశారు.తృతీయ 5016మరియు షీల్డ్ బహుమతి కమిటీ చేతుల మీదుగా గెలుపొందిన చింత్రియాల కెప్టెన్ షేక్ దస్తగిరి తోటి క్రీడాకారులకు అందజేశారు.మరియు బెస్ట్ బ్యాట్స్ మాన్ 1516మరియు బెస్ట్ బోలరు1416రూపాయలు షల్డ్స్ దాత గొట్టం ప్రకాష్ సాఫ్ట్వేర్ అందుబాటులో లేకపోవడంతో స్నేహితుడు సోమగాని రాజశేఖర్ అందచేయడం జరిగింది. బహుమతుల ప్రధానోత్సవం అనంతరం,సన్మాన కార్యక్రమాన్ని గ్రౌండ్,దాత సత్యనారాయణ రాజు,కూల్ వాటర్ దాత,చింతకాయల వెంకన్న,డోజర్ దాత బొమ్మకంటి సైదులు,ప్రచురణ బుడిగేనరేష్ అడ్వాకెట్,జెపియాస్ టెంట్ దాత సైదాహుస్సేన్,రామకృష్ణ,మరియు మహేందర్,కుర్రి శ్రీనివాస్,లక్ష్మణ్ రాజు,రిషిత్,మరియు డాక్టర్ పిల్లుట్ల రవి బి.యస్సీ అగ్రికల్చర్.ఘనంగా,సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించరు. కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడా అభిమాన్యులు ఇతరులు ఎలాంటి ఆటంకాలు, విధేదాలు లేకుండా అఖండ విజయకేతానం ఎగరవేశారు చేశారు .

# ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం.

**నందికొట్కూరు (మన ప్రజాశక్తి).**

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్యదర్శి సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం నాగేశ్వరావు డిమాండ్ చేశారు.మంగళవారం నందికొట్కూరు మండలం మల్లెల గ్రామంలో ఉపాధి పనులను సంఘం మండల కార్యదర్శి సి.నాగన్న తో కలిసి పర్యటించడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కమ్యూనిస్టు పార్టీ ల సహకారంతో ఆనాడు కాంగ్రెస్ పార్టీ యూపీఏ ప్రభుత్వం ఉపాధి హామీ చట్టం పార్లమెంటులో 2005లో చట్టం చేయడం జరిగిందని ఈ చట్టం మూలంగా గ్రామీణ ప్రాంతంలోని పేదలకు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్లకుండా గ్రామ అభివృద్ధికి సన్న చిన్న కార్ రైతుల ప్రయోజనాల కోసం ఉపాధి హామీ చట్టం ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ఈ చట్టం మూలంగా గ్రామీణ ప్రాంత పేదలకు వరం లాంటిదని ఆయన అన్నారు.ఉపాధి పనుల దగ్గర కనీస సౌకర్యాలు అయిన,నీటి సౌకర్యం నీడ సౌకర్యం కల్పించాలని వేసవిలో వడదెబ్బ నుండి ఉపాధి కూలీలను కాపాడేందుకు మజ్జిగ పంపిణీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు పని చేసిన ఉపాధి కూలీలకు ప్రతివారం బిల్లులు చెల్లించాలని, 30 రోజులు పని చేసిన ప్రతి వ్యవసాయ కూలికి పనిముట్లు అందజేయాలని ఆయన కోరారు, రెండు పూటలా పేస్ యాప్ పెట్టడం మూలంగా ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని కావున వెంటనే ఫేస్ షాపును రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఉపాధి సమస్యల పరిష్కారం కోసం గ్రామ సచివాలయం ముందు ఆందోళన చేపట్టాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ స్వాములు ఉపాధి కూలీలు నాగరాజు, దుబ్బన్న,దామోదర్ నాయుడు,డి.దస్తగిరి, కృష్ణయ్య,ఫరుద్ భాష, రాము,లక్ష్మి,బసిరున్, కాసిం,కలం తదితరులు పాల్గొన్నారు.



# మాజీ డిఎస్పీ నళినినీ సన్మానించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూన్ 02.2026**



యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్న భువనగిరి కి చెందిన దోమకొండ నళిని ని మంగళవారం భువనగిరి బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మహిళా నాయకురాలిగా ముందుండి పోరాటం చేసిన నళిని కి ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. నళిని కి రావాల్సిన ఉద్యోగ బెనిఫిట్స్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బి ఆర్ ఎస్ నాయకులు గుజ్జ పవన్, రాళ్ళబండి వనజ వెంకటాచారి, మార్గం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



### అమరుల త్యాగాల ఫలమే నేటి తెలంగాణ: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

**నల్లగొండ టౌన్,జూన్ 2 (మన ప్రజాశక్తి ):**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 12 సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా నల్లగొండ పరేడ్ గ్రౌండ్‌లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు అవతరణ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే నాలుగు కోట్ల ప్రజల ఆరు దశాబ్దాల ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా విప్లవాల పురిటిగడ్డగా చరిత్రలో నిలిచిందని, సాయుధ పోరాటం నుంచి మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు ఈ నేల కీలక పాత్ర పోషించిందని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తాను మంత్రి పదవిని సైతం త్యజించి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్న మంత్రి, నల్లగొండ జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు.జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిమహాలక్ష్మి పథకంజిల్లాలో మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు ఆర్టీసీ బస్సుల్లో ఇప్పటివరకు 10.83 కోట్ల ఉచిత ప్రయాణాలు కల్పించగా, రూ.508.85 కోట్ల ప్రయోజనం చేకూరిందన్నారు. రూ.500 గ్యాస్ సిలిండర్ పథకం కింద 2,52,963 మంది లబ్ధిదారులకు రూ.44.12 కోట్ల సబ్సిడీ అందించినట్లు తెలిపారు.డీఆర్‌డీఏ, గృహనిర్మాణ, వైద్య ఆరోగ్య, గిరిజన సంక్షేమ, రవాణా, అగ్నిమాపక శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాలు, స్టాళ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బాలభవన్ నాగార్జునసాగర్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా పోలీస్ సేవ పథకాల లబ్ధిదారులకు మంత్రి సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు నెల్లికంటి సత్యం, శంకర్ నాయక్, నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, ఎస్పీ శరత్ చంద్ర పవార్, అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, డిప్యూటీ మేయర్ అష్రఫ్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడవిదేవులపల్లిలో ఘనంగా 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**?అడవిదేవులపల్లి /జూన్ 02( మన ప్రజాశక్తి )**

12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు జాతీయ జెండాతో పాటు పార్టీ జెండాను ఆవిష్కరించి,తెలంగాణ ఉద్యమ అమరుల త్యాగాలను స్మరించుకున్నారు.?ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ?ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలను నెరవేర్చిన మహోన్నత నాయకుడు కేసీఆర్ అని అన్నారు.?ఆయన నాయకత్వంలో సాగిన సుదీర్ఘ ఉద్యమం,నిరంతర పోరాటం ఫలితంగానే ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలసాకారమైందన్నారు.?తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలు,త్యాగాలు చిరస్మరణీయమైనవి.వారి ఆశయాలను రాష్ట్ర ప్రజలు ఎన్నటికీ మరువలేరన్నారు.?తెలంగాణ అభివృద్ధి,ఆత్మగౌరవ పరిరక్షణ కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారుఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధనావత్ బాలాజీ నాయక్,మాజీ జెడ్పిటిసి కుర్ర సేవ్యా నాయక్, మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కొత్త మర్రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీను నాయక్,మాజీ మిర్యాలగూడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండి వెంకటేశ్వర్లు,మాజీ సర్పంచ్ లు పకీర నాయక్,పిల్లి సింగన్న,మాజీ ఉప సర్పంచ్ కేశబోయిన కొండలు,మాజీ కో ఆప్షన్ సభ్యుడు షేక్ బాబు జాని,హుస్సేన్,స్వామి, లింగయ్య,చిన్న,హరీష్,కనిగిరి శ్రీను,బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

GENERAL జనరల్
మన ప్రజాశక్తి
www.ManaPrajasakti.com
తెలంగాణ ఆంధ్రప్రదేశ్

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మలిదశ ఉద్యమకారుడు నెర్ధం భాస్కర్ గౌడ్





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి:**

ఉప్పల్ మండే మార్కెట్లో చిలుక నగర్ తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ మాజి రాష్ట్ర కార్యదర్శి నెర్ధం భాస్కర్ గౌడ్ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, అమరులను స్మరించుకుంటూ జండా ఆవిష్కరణ చేసి జై తెలంగాణ నినాదాలు చేస్తూ ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా నెర్ధం భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 250 గజాల ఇల్లు స్థలము,గుర్తింపు కార్డు, అమరవీరుల కుటుంబాలకు ఉద్యోగం, పెన్షన్, ప్రభుత్వం ఉద్యమకారులకు ఇవ్వాలని నిజమైన నివాళులు అర్పించిన వారము అవుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు గజ్జెల సత్యరాజ్ గౌడ్, ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులు మోహన్ రెడ్డి, నిమ్మనగోటి నాగరాజు, బాబు, రాములు, యాదగిరి, అనంతరెడ్డి, మనోజ్, వెకటేష్,మల్లయ్య,అధ్యక్షులు యాదయ్య, లక్ష్మణ్, రవి, రామిరెడ్డి,నవీన్ చారి,నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





## జెండాను ఆవిష్కరించిన కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు, ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ డివిజన్లో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కంటెస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ముదిరాజ్ బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ జాతీయ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు సందర్భంగా అరటికాయల భాస్కర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి పార్టీ ఇచ్చిన ఎస్ ఐ ఆర్ కార్యక్రమం అలాగే పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం త్వరలోనే ప్రారంభిస్తామని ఇందులో అందరు భాగ్యస్వామ్యం కావాలని సూచించడం జరిగిందిఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు. ఉద్యమకారులు. మాజీ అధ్యక్షులు, మాజీ మహిళా అధ్యక్షురాలు ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# సోనియమ్మ దయతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు





## ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్,జూన్ 2,మన ప్రజాశక్తి :**

ఉప్పల్ నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగానిర్వహించారు ఇందిరా గాంధీ విగ్రహం వద్ద ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పరమేశ్వర్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందంటే అది సోనియమ్మ దయ వల్లే. రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత సోనియా గాంధీ కి, తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది స్పష్టం చేశారు ,"తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రజల స్వాభిమానాన్ని నిలిపింది. గోదావరి సరస్వతి పుష్కరాలు,తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ,మేధావులకు గౌరవ వేతనం, కళాకారులకు ప్రోత్సాహం, రచయితలకు, కవులకు సముచిత గౌరవం కల్పించింది. ప్రజా పాలన అంటే కాంగ్రెస్ పాలనే"అని స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మకంగా ఇచ్చిందని, తెలంగాణ ప్రజలు సోనియా గాంధీ కి ఎప్పటికీ కృతజ్ఞతతో ఉండాలని పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలోఉప్పల్, రామంతాపూర్, హబ్సిగూడ, చిలకనగర్, నాచారం ,మల్లాపూర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జిల్లా కార్యవర్గ సభ్యులతో పాటు సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# శాలిగౌరారంలో జాతీయ జెండా ఆవిష్కరణ..

## రాష్ట్ర అభివృద్ధి దేశానికి ఆదర్శమన్న పున్న కైలాష్ నేత

**శాలిగౌరారం/నల్లగొండ,జూన్ 2 ( మన ప్రజాశక్తి ):**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శాలిగౌరారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ నేత జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలకు అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయం,



విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి, రహదారులు, సాగునీటి రంగాల్లో విశేష పురోగతి సాధిస్తూ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ప్రతి కార్యకర్త బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ నరిగే నరసింహ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చామల మహేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందాల సమరం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, పలువురు సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోట్ల ఆకాంక్షలకు ప్రతిరూపం తెలంగాణ..

## అమరవీరుల ఆశయాలకు వందనం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ/నల్లగొండ,జూన్ 2 (మన ప్రజాశక్తి ) :**

వేలాది అమరవీరుల త్యాగఫలం, లక్షలాది ఉద్యమకారుల పోరాట ఫలితం, కోట్లాది ప్రజల ఆకాంక్షల ప్రతిరూపమే తెలంగాణ రాష్ట్రం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని దేవరకొండ పట్టణంలోని ఆర్డీవో, ఎంపీడీవో, మున్సిపల్ కార్యాలయాల్లో నిర్వహించిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు.



ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో ఏళ్లపాటు సాగిన ఉద్యమాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, విద్యార్థుల పోరాటాలు, ఉద్యోగుల సమ్మెలు, ఉద్యమకారుల అంకితభావం, అమరవీరుల త్యాగాల ఫలితంగానే నేడు తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఎమ్మెల్యే అన్నారు.కోట్లాది తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చుతూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మార్గం సుగమం చేసిన సోనియా గాంధీకు దేవరకొండ ప్రాంత ప్రజల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు."తెలంగాణ ఉద్యమంలో ప్రతి గ్రామం పోరాడింది.. ప్రతి కుటుంబం త్యాగం చేసింది.. ప్రతి ఉద్యమకారుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. వారి సేవలు, త్యాగాలు చిరస్మరణీయాలు" అని ఆయన పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులు, అమరవీరులు, ప్రజా పోరాట యోధులకు ఎమ్మెల్యే వినమ్ర నివాళులు అర్పించారు.

కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ త్యాగాలను స్మరించిన పోలీస్ శాఖ

## జిల్లా పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ-- గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ శరత్ చంద్ర పవార్

**నల్లగొండ టౌన్,జూన్ 2 (మన ప్రజాశక్తి ):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీస్ అధికారుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. తరువాత ఎస్పీతో పాటు పోలీస్ అధికారులు, సిబ్బంది తెలంగాణ తల్లి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ



మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు, విద్యార్థులు, అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శక, బాధ్యతాయుత పాలన అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల రక్షణే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత అని ఆయన తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీస్ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు శివరాం రెడ్డి, రవికుమార్, శ్రీనివాసులు, సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, మినిస్టీరియల్ సిబ్బంది, మహిళా పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా

**నల్లగొండ టౌన్,జూన్ 2 (మన ప్రజాశక్తి ):**

నల్లగొండ జిల్లాలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో సస్యశ్యామలం చేశామని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల కారణంగా రాష్ట్రం నష్టపోతుందన్నారు. తెలంగాణ వ్యతిరేక శక్తుల వల్ల రాష్ట్రానికి అన్యాయం జరుగుతోందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం కేసీఆర్ నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.

అనంతరం కళ్యాణి శేఖర్ ఆధ్వర్యంలోని "నాట్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ డాన్స్" బృందం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించగా, అవి ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులను శాలువాలతో సత్కరించారు.

వేడుకల ప్రారంభానికి ముందు గడియారం సెంటర్ వద్ద ఉన్న అమరవీరుల స్మారక స్థూపం వద్ద నేతలు నివాళులర్పించారు. అలాగే శ్రీకాంతాచారి విగ్రహం మరియు ఎన్జీ కాలేజీ వద్ద ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిరంజన్ వలి, చెరుకు సుధాకర్, ఏనుగుల రాకేష్ రెడ్డి, కార్పొరేషన్ మాజీ చైర్మన్లు, పార్టీ నాయకులు, కార్పొరేటర్లు, సర్పంచులు,



మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేపు నకిరేకల్‌లో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభ

## ప్రతి మండలం, పట్టణం నుంచి భారీగా తరలిరావాలి: జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి

**నల్లగొండ,జూన్ 2 ( మన ప్రజాశక్తి ) :**

ఈ నెల 3వ తేదీన నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించనున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం నకిరేకల్‌లో మహాసభ నిర్వహించనున్న ఫంక్షన్ హాల్‌ను పరిశీలించిన అనంతరం జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా మహాసభకు ప్రతి మండలం, ప్రతి పట్టణం నుంచి జర్నలిస్టులు భారీ సంఖ్యలో హాజరుకావాలని కోరారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసే ఏకైక సంఘం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) అని ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో జర్నలిస్టుల సంక్షేమం,



సమస్యల పరిష్కారానికి సంబంధించిన పలు కీలక తీర్మానాలను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు, ఇంటి స్థలం, గృహ నిర్మాణ సౌకర్యం, హెల్త్ కార్డు తదితర సంక్షేమ పథకాల సాధన కోసం టీయూడబ్ల్యూజే నిరంతరం పోరాటం చేస్తోందని చెప్పారు. ఈ సన్నాహక సమావేశంలో జిల్లా నాయకులతో పాటు నకిరేకల్ నియోజకవర్గ నాయకులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరుల
# ఆశయ సాధనే బీఎస్పీ లక్ష్యం

**-- రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్**
**బీఎస్పీకి చెందిన 39 మందిపార్లమెంట్ సభ్యుల మద్దతుతో తెలంగాణ రాష్ట్రం - ఇబ్రహీం శేఖర్**
**సామాజిక తెలంగాణ సాధించేవరకు బిఎస్పి పోరాటం - బానోత్ రవీందర్ నాయక్**

**హైదరాబాద్ జూన్ 2, మన ప్రజాశక్తి**



తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ గన్‌పార్క్‌లోని అమరవీరుల స్థూపం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రహీం శేఖర్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి అమరవీరుల స్థూపానికి పూలమాలలు సమర్పించి, తెలంగాణ అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఎవరి దయాదాక్షిణ్యాల వల్ల ఏర్పడలేదని, వేలాది మంది విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు మరియు ప్రజలు చేసిన త్యాగాలు, పోరాటాలు, బలిదానాల ఫలితంగా సాధించుకున్న ప్రజల రాష్ట్రం అని పేర్కొన్నారు. తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులందరికీ బీఎస్పీ తరపున శిరసు వంచి నివాళులు అర్పిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు విషయంలో బీఎస్పీ అధినేత్రి బాహేన్ కుమారి మాయావతి గారి, దూరదృష్టి నాయకత్వంలో బీఎస్పీకి చెందిన 39 మంది పార్లమెంట్ సభ్యులు తెలంగాణ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో బీఎస్పీ పోషించిన పాత్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. అయితే రాష్ట్రం ఏర్పడి సంవత్సరాలు గడిచినా తెలంగాణ ఉద్యమం ఆకాంక్షించిన సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బహుజనుల అభివృద్ధి ఇంకా పూర్తిస్థాయిలో సాధ్యం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారాలు మారినా, బహుజనుల జీవితాల్లో ఆశించిన మార్పు రాలేదని విమర్శించారు."తెలంగాణ రాష్ట్ర కోసం అమరవీరులు కలలు కన్నది కొందరి కుటుంబాల పాలన కోసం కాదు... బహుజనుల రాజ్యాధికారం కోసం. ఆ ఆశయాలను సాకారం చేసి, సామాజిక న్యాయ తెలంగాణను నిర్మించే శక్తి బహుజన్ సమాజ్ పార్టీకే ఉంది. అమరవీరుల త్యాగాలకు నిజమైన నివాళి అంటే బహుజనులకు రాజకీయ అధికారం అందించడం" అని ఇబ్రహీం శేఖర్, స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామ్ కృష్ణ , నల్గొండ జోనల్ ఇంచార్జ్ బానోత్ రవీందర్ నాయక్, మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ ముల్లంగిరి శ్రీహరి చారి, పార్లమెంట్ ఇంచార్జ్ కసుకుర్తి శ్రీహరి, మేడ్చల్--మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు మల్లెపోగు విజయ్ రాజు, సీనియర్ నాయకులు సుక్క దయానంద్, బోడుప్పల్ సర్కిల్ ఇంచార్జ్ బోట్ల విజయ్,జిల్లా కమిటీ నాయకులు, అసెంబ్లీ కమిటీ నాయకులు, డివిజన్ నాయకులు, పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పీర్జాదిగూడలో ఘనంగా తెలంగాణ
# రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...



**జాతీయ జెండా ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**





**మేడ్చల్ జిల్లా మేడిపల్లి జూన్ 2, మన ప్రజాశక్తి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి, పీర్జాదిగూడ డివిజన్లలో అమరవీరుల స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహాల వద్ద పుష్పాంజలి ఘటించి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన బీఆర్ఎస్ అధినేత తెలంగాణ తొలిముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు (కేసీఆర్) నాయకత్వాన్ని గుర్తు చేసుకుంటూ తెలంగాణ ఆవిర్భావం వెనుక ఉన్న ఉద్యమ చరిత్రను కొనియాడారు. మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం అనేది కోట్లాది ప్రజల కల. ఆ కలను సాకారం చేయడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో జరిగిన ఉద్యమం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. "తెలంగాణ అనేది ఒక రాష్ట్రం మాత్రమే కాదు... అది త్యాగాల ఫలితం, ఆత్మగౌరవానికి ప్రతీక. అమరవీరుల ఆశయాలు, కేసీఆర్ చూపిన దిశే తెలంగాణ భవిష్యత్తుకు మార్గదర్శకం."తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన కేసీఆర్ చూపిన మార్గంలో రాష్ట్ర హక్కులు, ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, కొల్తూరి మహేష్, మధుసూదన్ రెడ్డి, కౌడే పోచయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, యూత్ అధ్యక్షులు ప్రభు, ఆకుల మధుకర్, శ్యామల శ్రీనివాస్, జిలాని పాషా, కందుకూరి ఆంజనేయులు, బాలరాజు, కోనేటి వెంకట్, మునికుంట్ల కిరణ్ గౌడ్, బుల్లెట్ శంకర్, ప్రవీణ్ రెడ్డి, శ్రీరాములు గౌడ్, అయోధ్య యాదవ్, శ్రీకాంత్, జోసెఫ్ రెడ్డి, శివరాజు, వారికల శ్రీనివాస్, రాయల అశోక్, సతీష్, శ్రీనివాస్ రెడ్డి, అశోక్ రెడ్డి, మల్లం వెంకటేష్ గౌడ్, వెంకట్, రామకృష్ణ, పాశం నరేందర్ రెడ్డి, తిరుమలేష్,అమర్ పటేల్, (యు.బి.ఏ. 7)అధ్యక్షులు ఆకుల సత్యనారాయణ, పుల్ల శ్రీనివాస్, మేడబోయిన విజయ్ యాదవ్, జమీల్, సుభాన్, కళ్యాణి, ఇందిరా, లావణ్య, సరస్వతి, సరిత, సావిత్రి, సంధ్య, పన్నాభాయ్, అక్కలశ్రీనివాస్, శంకర్ గౌడ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి:**





మల్లాపూర్ ఎలిఫెంట్ సర్కిల్ సమీపంలో నిర్మాణంలో ఉన్న వంద పడకల ఆసుపత్రి పనులను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిని అధికారులతో కలిసి సమీక్షించి, పనులు నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని సూచించారు. ఆసుపత్రి అందుబాటు లోకి వస్తే మల్లాపూర్, నాచారం, కాప్రా, హబ్సిగూడ , చర్లపల్లి తదితర పరిసర ప్రాంతాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు లభిస్తాయని పేర్కొన్నారు. నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిలుక నగర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి :**



బిఆర్ఎస్ పార్టీ చిలకనగర్ డివిజన్ మాజీ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు గుడి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలోతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను చిల్కానగర్ చౌరస్తాలో జాతీయ జెండా బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల నరేష్ ముదిరాజ్, ఈరెల్లి రవీందర్ రెడ్డి, కొంపల్లి రవీందర్ ముదిరాజ్,, కొంపల్లి రాజు, గడ్డం పాపి రెడ్డి, శనిగరం తిరుమలేష్, పొట్టోలో రాజు, పాలమాకుల సురేష్, నాని, మేస్త్రీ మల్లేష్, సువర్ణ, రేణుక, ఆంజనేయులు, వెంకటేష్, మహమూద్, రాజేష్, రఫిక్, ఆలీ, స్వామి, దశరథ్ నాగరాజ్, రాజు, మంచు తదితరులు పాల్గొన్నారు...



## ఉప్పల్ మున్సిపల్ కార్యలయం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఉప్పల్, జూన్ 2,మన ప్రజాశక్తి :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉప్పల్ మున్సిపల్ కార్యాలయశీ లో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దశాబ్దాల పోరాట ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకుసాగుతోంది అని పేర్కొన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజాసేవకు కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. జూన్ 2 తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని, అసమానతలు, అవమానాలు, అణిచివేతల నుండి విముక్తి పొంది స్వరాష్ట్ర స్వప్నం సాకారమైన చారిత్రక దినమని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరి కృషిని గుర్తుచేసుకుంటూ రాష్ట్ర అభివృద్ధి కోసం అందరూ కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.

## రామంతపూర్ డివిజన్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు





**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి :**

రామంతాపూర్ డివిజన్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు అద్వర్యం లో నిర్వహించారుఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ నాయకులు మధుసూదన్ రెడ్డి పాలకూరి శ్రీకాంత్ రామసహాయం శ్రీనివాస్ రెడ్డి కొప్పు నర్సింగ్ రావు ,సురం శంకర్ ,చాంద్ పాషా ,శంకర్ తుట్ నరసింహ ,వెంపటి శ్రీను మనీష్ ,రామచంద్ర చారి మోహన్ బాబు లక్ష్మణ్ మహేందర్ సాగర్ ,ముత్యాల మధు ,చెగురి శ్రీను ,వనంపల్లి శ్రీనివాస్ ,సమ్మద్ ,గోపీచారి, నందు ,బాబురావు ,మారుతీ ,ఆపిల్ శ్రీనివాస్ మల్లికార్జున్ బాలరాజు, వెంకటరమణ రాజు, శరత్ ,వంశీ ,శ్రీరామ్ ,లడ్డు ,ప్రేమ్ ,సతీష్ ,వినోద్, షరీఫ్ మహిళా సోదరీమణులు సంధ్య ,కుర్నా లక్ష్మి రాధమ్మ లక్ష్మి ,మంజుల ,సబితా తదితరులు పాల్గొన్నారు ....

## ఈటల రాజేందర్ ను కించపరిచే విధంగా వెలిసిన బ్యానర్ పై చర్యలు తీసుకోవాలి



**ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మార్నేని ఫణిద్ర**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి :**

ఈటెల రాజేంద్ర ను కించపరిచే విధంగా ఏర్పాటు చేసిన బ్యానర్ల ను తెలంగాణ బిజెపినాయకులు కార్యకర్తలు ముక్తకంఠంతో ఖండిస్తున్నాం, ఇది ఒక నాయకుడి పై వ్యక్తిగత దాడి మాత్రమే కాదు తెలంగాణ బిజెపి ఎదుగుదలను చూసి భయపడుతున్న ప్రత్యర్థి రాజకీయ శక్తులు అసురక్షిత భావానికి నిదర్శనం, మంగళవారం ఉప్పల్ డివిజన్ బిజెపి అధ్యక్షులు మర్నేని ఫణింద్ర ఆధ్వర్యంలో ఉప్పల్ ఏసిపి వెంకట్ రెడ్డి ని కలిసి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ను కించపరిచే విధంగా బ్యానర్లను ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా రిప్రజెంటేషన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో చిలకనగర్ కంటెస్టూడి కార్పెంటర్ గోనె శ్రీకాంత్ ఉప్పల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి తీగ విట్టల్ రావు ముదిరాజ్ నామ శ్రవణ్ ఉపాధ్యక్షులు అంజి రెడ్డి సీనియర్ నాయకులు ఫకీర్ నర్సిరెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జయరాం యువ మోర్చా అధ్యక్షుడు ఆడెపు రమేష్ రాచకొండ శివ పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి :**

ఉప్పల్ మినీ శిల్పారామం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా మంగళవారం చైతన్య కుసుమ ప్రియ శిష్య బృందం భరతనాట్య ప్రదర్శన ఎంతగానో అలరించింది. పుష్పాంజలి, కల్యాణరామ, స్వరజతి, ఇండెండువచ్చితివిరా, రంజనిమాల, సూర్యాష్టకం, ఆంజనేయ కీర్తనం , తిల్లాన అంశాలను కళాకారులూ తనూజ, శ్రీలత, నమ్రత, లాశ్రీత సాయి, అనన్య, హర్షిని, నీతిక, కావ్య, తరిని మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. ప్రముఖ భరతనాట్య గురువులు శ గీత గణేశన్ ముఖ్య అతిధిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.


## ఆలేరు మండలం సాయిగూడెం నూతన పంచాయతీ కార్యదర్శి గ్యార విజయకుమార్‌కు బీఆర్ఎస్ ఘన సన్మానం



**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూన్ 02.2026**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి నూతన గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన గ్యార విజయకుమార్ ను సాయిగూడెం బీఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ పారదర్శక పరిపాలన అందించాలని, గ్రామాభివృద్ధికి విశేష కృషి చేయాలని ఆకాంక్షించారు. నూతన కార్యదర్శి నాయకత్వంలో గ్రామంలో పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారంలో మరింత వేగం పెరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.నూతన కార్యదర్శి గ్యార విజయకుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల సహకారంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేసేందుకు కృషి చేస్తానని, గ్రామాభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని తెలిపారుఈ కార్యక్రమంలో బీజని బాల్‌రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు, కొండ చంద్రారెడ్డి, అంజద్, గోపు మహేందర్‌రెడ్డి, ముద్దేపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య, బొప్పాపురం వెంకటేష్, ముద్దేపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతికుమార్, ఆలేటి కర్ణాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్, గంగాధరి ఉప్పలయ్యతో పాటు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.గ్రామాభివృద్ధి లక్ష్యంగా నూతన కార్యదర్శికి బీఆర్ఎస్ నాయకులు సంపూర్ణ సహకారం అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

## ఉద్యమకారుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం..





ఎస్.టీ.ఓ శ్రీనివాసులు

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూన్ 02.2026**

ఉద్యమకారుల త్యాగాలు, నిరంతర పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని ఎస్టీఓ శ్రీనివాసులు తెలిపారు.మంగళవారం ఆలేరు మండలంలోని సబ్ ట్రెజరీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం శ్రీనివాసులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం వేలాది మంది ఉద్యమకారులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.వారి పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వివిధ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించిందని,ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఉద్యోగులు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.అనంతరం గ్రంథాలయం లోను జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.టి.ఓ కే. శ్రీనివాసులు, సీనియర్ అసిస్టెంట్స్ బి.శ్రీనివాస్, పి.గురునాథ్, జూనియర్ అసిస్టెంట్స్ సుజాత, సర్వేశ్వర్, గ్రంథ పాలకులు రాజు, స్వప్న తదితరులు పాల్గొన్నారు

## విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా తోటకూర యాదయ్య నియామకం



శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ జర్నలిస్టులు, ఉపాధ్యాయులు

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూన్ 02.2026**

భువనగిరి పట్టణంలోని శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ కరస్పాండెంట్ తోటకూర యాదయ్య, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా మంగళవారం సీనియర్ జర్నలిస్టులు, శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ఉపాధ్యాయులతో కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తోటకూర యాదయ్య యాదవ్ మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు, జిల్లాలో అందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేస్తానని , పేద, మధ్యతరగతి విద్యార్థులకు విద్యా పరంగా తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు కొడారి వెంకటేష్, పాక జహంగీర్ యాదవ్ లు తోటకూర యాదయ్య ను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి ప్రశాంతి విద్యా నికేతన్ ఉపాధ్యాయ బృందం తోటకూర కృష్ణ, తోటకూర సంతోష, పాక మౌనిక, పింకి, భవ్య, స్వప్న, ప్రమీల, కనకలక్ష్మీ, రషీద, మాధవి, సరిత, జోసెఫ్, షాబుద్దీన్, కృష్ణ, నవరతన్, సురేందర్, పాఠశాల సిబ్బంది, రాజు, ఇంద్రయ్య, అయేషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## ఉప్పల్ డివిజన్ బీజేపీ కార్యాలయం లో ఘనంగా పతాక ఆవిష్కరణ

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి:**





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉప్పల్ డివిజన్ బీజేపీ కార్యాలయం వద్ద ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్నేని ఫణీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా పతాక ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన సీనియర్ నాయకులు, వివిధ మోర్చాల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మార్నేని ఫణీంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మార్నెని ఫణీంద్ర మాట్లాడుతూ, తాను మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఉద్యమకారుడిగా భాగస్వామ్యం వహించిన అనుభవాలను గుర్తు చేసుకుంటూ, తెలంగాణ రాష్ట్ర సాధన అనేది నీళ్లు, నిధులు, నియామకాల కోసం జరిగిన దీర్ఘకాల పోరాటాల ఫలితమని పేర్కొన్నారు. అనేక మంది అమరవీరుల త్యాగాలు, అసెంబ్లీ ముట్టడి, మిలియన్ మార్చ్, సకల జనుల సమ్మె వంటి ఉద్యమాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ ఏర్పడి దశాబ్దానికి పైగా గడిచినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం గానీ, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గానీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలైన నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో పూర్తి స్థాయిలో న్యాయం చేయలేకపోయాయని విమర్శించారు.తెలంగాణ సాధన కోసం ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల ఆశయాలు నెరవేరాలంటే భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీజేపీకి అవకాశం కల్పిస్తారని, బీజేపీ ద్వారానే తెలంగాణ ప్రజల కలలు సాకారమవుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు తీగ విఠల్ రావు ముదిరాజ్, నామ శ్రవణ్, సీనియర్ నాయకులు షామీర్పేట ధర్మారెడ్డి, ఉపోజు బలవంత్ చారి, సోలేటి బ్రహ్మాచారి, తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఫకీర్ నర్సిరెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్, డివిజన్ ఉపాధ్యక్షులు అంజి రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మద్దెల పద్మ, యువ మోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు జయరాం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరేందర్ వెంకట్ ముదిరాజ్, షరియర్, శివకుమార్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ విచారణకు స్వీకరించిన గిరిజన హక్కుల ఫిర్యాదు

**బుట్టాయిగూడెం: మే 2( మన ప్రజాశక్తి)**

ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలానికి చెందిన గిరిజన హక్కుల పరిరక్షకుడు కూరం విజయ శేఖర్ సమర్పించిన ఫిర్యాదును జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ (ఎన్‌సీఎస్టీ), భారత ప్రభుత్వ రాజ్యాంగబద్ధ సంస్థ, అధికారికంగా స్వీకరించి విచారణ ప్రారంభించింది.ఫిర్యాదులో ఒక వ్యక్తి మోసపూరితంగా షెడ్యూల్డ్ ట్రైబ్ (కోయ) కమ్యూనిటీ సర్టిఫికెట్ పొందినట్లు, ఆ సర్టిఫికెట్ ఆధారంగా గిరిజనులకు మాత్రమే చెందిన ప్రయోజనాలను పొందినట్లు ఆరోపించబడింది. ఈ అంశంపై జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్ ఏలూరు జిల్లా కలెక్టర్‌ను 30 రోజుల్లో పూర్తి నివేదిక సమర్పించాలని ఆదేశించింది.భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 338ఏ ప్రకారం పనిచేసే జాతీయ షెడ్యూల్డ్ ట్రైబ్స్ కమిషన్‌కు సివిల్ కోర్టు అధికారాలు ఉన్నాయి. కమిషన్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులు వాస్తవాలను పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది.

ఈ పరిణామం గిరిజన హక్కుల పరిరక్షణకు ఒక ముఖ్యమైన అడుగు. నిజమైన ఆదివాసుల రాజ్యాంగ హక్కులను కాపాడడం ప్రతి ప్రభుత్వ సంస్థ యొక్క బాధ్యత. గిరిజన రిజర్వేషన్లు, ఉద్యోగాలు, విద్యా అవకాశాలు మరియు ఇతర సంక్షేమ పథకాలపై ఎలాంటి అక్రమ ఆక్రమణలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాము.

గిరిజన సమాజ సభ్యులు తమ హక్కుల పరిరక్షణ కోసం చట్టబద్ధ మార్గాల్లో ముందుకు రావాలని, అక్రమాలు లేదా అనుమానాస్పద కమ్యూనిటీ సర్టిఫికెట్ల గురించి సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము

## తెలంగాణ సాధనలో కేసీఆర్ పాత్ర చిరస్మరణీయం

### సాయి గూడెం బి.ఆర్.ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధారి సుధీర్ కుమార్

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూన్ 02.2026**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది.

ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు పోరాడి కోట్లాది ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి సేవలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి ప్రత్యేక రాష్ట్ర సాధనకు నాయకత్వం వహించిన మహోన్నత నాయకుడు కేసీఆర్ గారేనని కొనియాడారు.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సాగునీరు, వ్యవసాయం, సంక్షేమం, విద్య, వైద్యం తదితర రంగాల్లో తెలంగాణ దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చిరస్మరణీయమని తెలిపారు.

అలాగే ఆలేర్ నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నాయకత్వం పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని సుధీర్ కుమార్ అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని కొనియాడారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించిన ఆయన, తెలంగాణ ప్రజల ఆశయాల సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజని బాల్ రాజ్, ఉదరి రాములు, బండి శ్రీనివాస్ ఇంజరాజు,కొండ చంద్రారెడ్డి, అంజద్,గోపు మహేందర్ రెడ్డి, ముద్దెపాక లక్ష్మయ్య, ముద్దేపాక నరసయ్య,బొప్పాపురం వెంకటేష్, ముద్దేపాక నరేందర్, మక్బూల్, బొడ్డు మహేందర్, పిల్లిట్ల శేషాద్రి, కుండే మల్లేష్, ఆలేటి నరసయ్య, అల్వాల శాంతి కుమార్, ఆలేటి కర్ణాకర్, బోగారం మురళి, మైల శ్రావణ్ కుమార్, గంగాధరి ఉప్పలయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మద్ది ఆలయంలో తమలపాకుల పూజ



**జంగారెడ్డిగూడెం మే 2 ( మన ప్రజాశక్తి )**



జంగారెడ్డిగూడెం మండలము, గురవాయిగూడెం గ్రామము నందు తెల్ల మద్ది చెట్టు క్రింద స్వయంభువులై వెలిసిన శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దేవస్థానం నందు ఉదయం గం.10.12 ని.లకు ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చైర్మెన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు భాధ్యతలు స్వీకరించినారు. అనంతరం చైర్మెన్, రాజాన సత్యనారాయణ అధ్యక్షణలో జరిగిన సాధారణ సమావేశంలో ఓబిళ్ళనేని సూర్యభవానీ శ్రీ చింతపల్లి రత్నసురేష్ , ధూళిపాళ్ల సూర్యచంద్ర వెంకట ప్రభాకరరావు వల్లూరి సునీత జగన్నాధం వెంకటమ్మ , తిరుమలశెట్టి నాగ వరలక్ష్మి అనీల దూనబోయిన నారాయణ మూర్తి , శ్రీమతి ఆరుగొల్లు సావిత్రి మరియు ఆలయ ఎక్స్.అఫిషియో మెంబర్ వేదాంతం వెంకటాచార్యులు వారు పాల్గొనినారు. సదరు సమావేశంలో శ్రీ స్వామి వారి దేవస్థానం వాహన పార్కింగ్ స్థల కొరతను అధిగమించుటకు మరియు డిజిటల్ సేవలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తగు చర్యల కొరకు ధర్మకర్తల మండలి తీర్మానించినదని ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి =.ఎ. చందన తెల్పినారు శ్రీ మద్ది ఆంజనేయస్వామి వారి దర్శనార్ధము చుట్టు ప్రక్కల గ్రామముల నుండియే గాక సుదూర ప్రాంతముల నుండి అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి వారి ఆలయము చుట్టూ 108 ప్రదక్షణలు చేసి, మొక్కుబడులు తీర్చుకుని, శ్రీ స్వామి వారికి అత్యంత ప్రీతీకరమైన తమలపాకులు (నాగవల్లీ దళములు)తో అష్టోత్తరం పూజలను, అన్నప్రాసనలు, వాహనం పూజలను ఆలయ అర్చకులచే నిర్వహించుకునినారు. ఈ రోజు శ్రీ స్వామి వారి దర్శనార్ధం ఈ రోజు మద్యాహ్నం/సాయంత్రం గం.3-00 వరకూ విచ్చేసిన సుమారు 2750 భక్తులకు శ్రీ స్వామి వారి నిత్యాన్నదాన సత్రము నందు అన్నప్రసాద వితరణ జరుపబడినది. ఈ రోజు మద్యాహ్నం/సాయంత్రం గం.3-30 ని.ల వరకూ శ్రీ స్వామి వారి దేవస్థానమునకు వివిధ సేవల రూపేణా రూ.3,85,665/-లు ఆదాయము వచ్చినది. శ్రీ స్వామి వారి దర్శనార్ధమై విచ్చేసిన భక్తులకు ఎటువంటి అసౌకర్యములూ కలుగకుండా తగిన ఏర్పాట్లు గావించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి అద్యక్షులు శ్రీ రాజాన సత్యనారాయణ గారు మరియు ఆలయ సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారిణి =.ఎ. చందన తెల్పినారు.

# మలిదశ ఉద్యమకారులకు ఘన సన్మానం

**తెలంగాణ రక్షణ సేన పార్టీ ఇంచార్జ్ కందటి మణిపాల్ రెడ్డి**

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూన్ 02.2026**

యాదాద్రి జిల్లా ఆలేర్ పట్టణంలో జూన్ 2న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారులు ఎర్ర జాన్సన్, పూల నాగయ్య, తమ్మిడి పద్మారావు, మొగుళ్ళ దేశాయి రెడ్డి, ఆడెపు బాలస్వామి,మందుల విజయలను తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపు మేరకు ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందడి మణిపాల్ రెడ్డి పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు

ఆలేరు ఫ్రెండ్స్ క్లబ్ లోజరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా తెలంగాణ అమరవీరుల స్థూపంతో పాటు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, తెలంగాణ ఉద్యమ రథసారథి ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటాలకు



మలిదశ ఉద్యమకారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు...

ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కందడి మనిపాల్ రెడ్డి మాట్లాడుతూ

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం 1997 నుండి అనేక కష్ట, నష్టాలను ఓర్చి ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన ఇలాంటి ఉద్యమ నాయకులను గుర్తించి ఘనంగా సన్మానించాలనే

కవితక్క పిలుపు మేరకు



ఆలేరులో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు

రాజకీయాలకు అతీతంగా నిజాయితీగల ఉద్యమ నాయకులను గుర్తించండంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు

ఇప్పటికైనా రేవంత్ సర్కార్ నిజమైన నిజాయితీగల ఉద్యమకారులను గుర్తించి స్వతంత్ర సమరయోధులుగా గుర్తించి పింఛన్, హెల్త్ కార్డు, 250 గజాల ప్లాటు ఇచ్చి గౌరవించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గండి చెరువులో పనులు కొనసాగించాలి,

**టీ నర్సాపురం మే 2 ( మన ప్రజాశక్తి )**

టీ నర్సాపురం మండలంలోని నిరుపేదలకు ఆర్థిక ఆసరాగా నిలిచిన గండి చెరువులో ఉపాధి హామీ పనులు యథాతథంగా కొనసాగించాలని, అక్రమ మట్టి తోలకలను వెంటనే నిలిపివేయాలని కోరుతూ గండిగూడెం గ్రామ పెద్ద కొరివి శేషారావు ఆధ్వర్యంలో మంగళవారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శేషారావు మాట్లాడుతూ "గండిగూడెం, పాకనాటిగూడెం, కొరివి రామన్నపాలెం గ్రామాలకు చెందిన 200 మందికి పైగా నిరుపేద కూలీలు గండి చెరువు ఉపాధి హామీ పనులపైనే ఆధారపడి జీవిస్తున్నారు. కరువు



సమయంలో వేరే పని దొరకని పరిస్థితుల్లో ఈ చెరువే వారికి అండగా నిలుస్తోంది. కానీ ఇటీవల యంత్రాలతో అక్రమంగా మట్టి తోలకం జరుపుతుండటంతో కూలీలు ఉపాధి కోల్పోయి వలస వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడింది" అని ఆవేదన వ్యక్తం చేశారు.'యంత్రాలు వద్దు, ఉపాధి హామీ ముద్దు' అనే నినాదంతో ఇప్పటికే జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామని, ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని శేషారావు విలేకరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు జట్ల సత్యనారాయణ, జె.డి. గంగాధర్ రావు, తోట సత్యనారాయణ, తోట రామకృష్ణ, దాసరి పుల్లారావు, సామాజిక కార్యకర్తలు ఎస్.డి. నాసర్ పాషా, పింగుల మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులు

**ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**
**టీ నర్సాపురం పాఠశాలలో ప్రతిభావంతులైన విద్యార్థినులను సత్కరించిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**

**టీ నర్సాపురం మే 2 ( మన ప్రజాశక్తి)**

విద్యతోనే వ్యక్తి వికాసం సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని సాధించే దిశగా కృషి చేయాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అన్నారు. మంగళవారం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో టి.నర్సాపురం జెడ్పీ హైస్కూల్ ప్లస్‌లో పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరంలో అత్యుత్తమ మార్కులతో ఉత్తీర్ణులైన విద్యార్థినులను ఆయన సత్కరించారు. విద్యార్థినులకు శాలువా, జ్ఞాపికతో పాటు ఒక్కొక్కరికీ రూ. 5 వేల చొప్పున మొత్తం రూ. 25 వేల



ప్రోత్సాహకాన్ని స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "కలలు కనండి, వాటిని సాకారం చేసుకోండి అనే దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలి. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యను ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విజయ పరంపర కొనసాగించాలి" అని పిలుపునిచ్చారు. సత్కారం పొందిన విద్యార్థినులుపదో తరగతి – తాడి లిఖిత సాయి, ఇంటర్ ప్రథమ సంవత్సరం – సయ్యద్ ఆరిశా, దూబా రమ్య, ఇంటర్ ద్వితీయ సంవత్సరం – కొక్కొండ రోషిత, పసుపులేటి హైమావతి. అనంతరం జెడ్పీ హైస్కూల్ ప్లస్ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, సిబ్బందిని ఎమ్మెల్యే అభినందించారు. మా కలల చదువుకు ఎమ్మెల్యే బాసటగా నిలవడం సంతోషంగా ఉందని విద్యార్థులు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు కి వినమ్రంగ కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన సీనియర్ నాయకులు (నావీజ డైరెక్టర్ )జట్ల సత్యనారాయణ,జనసేన యూత్ లీడర్ పింగుల మధు ఉపాధ్యాయులు నాని పల్లి ఏసుబాబు, సామాజిక కార్యకర్తలు ఎస్.డి. నాసర్ పాషా, కొరివి శేషారావు, జనసేన నాయకులు జె. డి గంగాదర్ రావు, తోట సత్యనారాయణ తోట రామకృష్ణ, దాసరి పుల్లారావు,విద్యార్థినుల తల్లిదండ్రులు సయ్యద్ అబ్దుల్లా, సూరిబాబు, సరోజినీ, దుర్గారావు, నాగలక్ష్మి, కుటుంబరావు, రాజారావు, బొట్టు ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల యువతకు 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్' యాప్

**నల్లగొండ,జూన్ 2 (మనప్రజాశక్తి ):**

పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న యువతకు ఉపయోగపడేలా రూపొందించిన 'రాకేష్ రెడ్డి ఈ-క్లాసెస్' యాప్‌ను మాజీ మంత్రి జగదీష్ రెడ్డి సోమవారం నల్లగొండలో ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అన్ని రకాల పోటీ పరీక్షలకు సంబంధించిన సమాచారం, అధ్యయన సామగ్రి, మార్గదర్శకత్వం ఒకే వేదికపై అందించే విధంగా యాప్‌ను రూపొందించడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా నిరుద్యోగ యువతకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.

యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించిన ఆయన, ఉద్యోగ నోటిఫికేషన్లు, పోటీ పరీక్షల సమాచారం, కెరీర్ మార్గదర్శకత్వం వంటి అంశాల్లో ఈ యాప్ సహాయకారిగా నిలుస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు రవీంద్ర నాయక్,



మాజీ మున్సిపల్ చైర్మన్ సైదిరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు.

# ఎంఎంసిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,ఉప్పల్, జూన్ 2, మన ప్రజాశక్తి :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎంసి కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమాన్ని స్మరించుకుంటూ, రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు నివాళులర్పించారు.



# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

**మాజీ కార్పొరేటర్ బన్నాల గీత**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఉప్పల్, జూన్ 2,మన ప్రజాశక్తి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా చిల్కానగర్, బీరప్ప గడ్డ డివిజన్లో జాతీయ జెండాను బిఆర్ఎస్ పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలిసి ఆవిష్కరించిన మాజీ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు మిఠాయిలు పంచుకొని బాణాసంచారా కలిసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు



# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 36 మందికి ఒక్కొక్కరికి10 వేల రూపాయలు జరిమానా విధించిన జంగారెడ్డిగూడెం మెజిస్ట్రేట్

**జంగారెడ్డిగూడెం మే 2 ( మన ప్రజాశక్తి )**

జంగారెడ్డి గూడెం లో డ్రంక్ అండ్ డ్రైవ్ ను ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు వారి యొక్క సిబ్బంది తో నిర్వహించగా 36 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు వారిపై గౌరవ మేజిస్ట్రేట్ వారు 36 మంది ఒక్కరికి 10,000/- చొప్పున 3,60,000/- జరిమానా ను విధించారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు జంగారెడ్డి గూడెం ఏఎస్పీ సుస్మిత ఆర్ ఐపీఎస్వారి యొక్క ఆదేశాల పై జంగారెడ్డి గూడెం ఇన్స్పెక్టర్ ఎం వి సుభాష్ యొక్క ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన పై జంగారెడ్డి గూడెం పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ట్రాఫిక్ ఎస్ఐ కుటుంబరావు మరియు వారి సిబ్బంది నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో మద్యం సేవించి వాహనం నడుపుతున్న 36 మందిపై జంగారెడ్డి గూడెం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేశారు. ఈ రోజు అనగా 01.06.2026 వ తేది న 36 మంది నింది తులను గౌరవ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచగ గౌరవ మేజిస్ట్రేట్ నిందితులపై దాఖలు చేసిన ఛార్జిషీట్‌లను పరిశీలించి తీర్పు వెలువరించారు. ఒక్కరికి 10,000/- చొప్పున 3,60,000/- రూపాయల జరిమానా విధించారు. ఈ చర్య ద్వారా మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు, జరిమానాలు తప్పవని పోలీసులు స్పష్టం చేశారు. రోడ్డు ప్రమాదాలను నివారిం చడానికి వాహన దారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని పోలీసులు మరోసారి హెచ్చరించారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగు తాయని ఎస్ఐ కుటుంబరావు హెచ్చరించినారు.

# 12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహణ



**అడవిదేవులపల్లి /జూన్ 2( మన ప్రజాశక్తి )**

12వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రాగ్య నాయక్ చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మోషన్ బిన్ అహ్మద్, పోలీస్ స్టేషన్లో ఎస్సై శేఖర్ అడవిదేవులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ కురాకుల చిన్న రామయ్య జెండా ఆవిష్కరించారు

# మిడుతూరులో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం.



**నందికొట్కూరు (మన ప్రజాశక్తి):-**

మిడ్తూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నాడు 2003-04 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం అత్యంత ఘనంగా జరిగింది. 22 ఏళ్ల తర్వాత తోటి మిత్రులను విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఒకే వేదికపై చూసుకుని పూర్వ విద్యార్థులందరూ అమితమైన సంతోషం వ్యక్తం చేశారు. తాము చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకునే దిశగా పూర్వ విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. పాఠశాల అవసరాల నిమిత్తం ఉపాధ్యాయుల కోసం 12-లాకర్ల సామర్థ్యం గల ఒక పెద్ద బీరువాను, స్టాఫ్ కోసం 3 కంప్యూటర్ టేబుళ్లను, అలాగే స్కూల్ గేట్ దగ్గర బస్ కోసం వేచి చూసే వారి కోసం 2 సిమెంట్ బెంచీలను కొనుగోలు చేసి ప్రధానోపాధ్యాయులకు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు నబి సాహెబ్ నూర్ భాషా మధు చంద్రకాంత్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ డిఎస్పీ నళినినీ సన్మానించిన బి.ఆర్.ఎస్ నాయకులు

**మన ప్రజాశక్తి ఆలేరు మండలం జూన్ 02.2026**

యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తన ఉద్యోగానికి రాజీనామా చేసి ఉద్యమంలో పాల్గొన్న భువనగిరి కి చెందిన దోమకొండ నళిని ని మంగళవారం భువనగిరి బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ వి యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మహిళా నాయకురాలిగా ముందుండి పోరాటం చేసిన నళిని కి ప్రభుత్వాలు తగిన గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. నళిని కి రావాల్సిన ఉద్యోగ బెనిఫిట్స్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బి ఆర్ ఎస్ నాయకులు గుజ్జ పవన్, రాళ్ళబండి వనజ వెంకటాచారి, మార్గం సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

